నేటి నుంచి పైడితల్లి ఉత్సవాలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, విజయనగరం ప్రజల కొంగుబంగారం పైడితల్లి అమ్మవారి నెల రోజుల ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అక్టోబరు 30తో ముగుస్తాయి. ఇప్పటికే పందిరిరాట, మండలదీక్షలు, సిరిమాను గుర్తింపు, తరలింపు క్రతువులు భక్తిశ్రద్ధల నడుమ జరిగాయి. ఇక్కడ నుంచి ఈ నెల రోజులపాటు భక్తులు మొక్కులు చెల్లించనున్నారు. వచ్చేనెల 10న అర్ధమండల దీక్షలు, 14న తొలేళ్లు, 15న సిరిమానోత్సవం జరుగుతాయి. 22న తెప్పోత్సవం, 27న రైల్వేస్టేషన్ వనంగుడిలో కలశజ్యోతి ఊరేగింపు, 29న ఉయ్యాలకంబాల నిర్వహించనున్నారు. 30న వనంగుడిలో జరిగే చండీ హోమం, పూర్ణాహుతి, దీక్ష విరమణతో ముగింపు పలకనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని దేవస్థానం సహాయ కమిషనర్ ప్రసాదరావు తెలిపారు.

అలంకరణలో అమ్మవారు

హుకుంపేటలో సందడి

పైడితల్లి అమ్మవారి ఇరుసు, సిరిమాను వృక్షాలు శనివారం అర్ధరాత్రి హుకుంపేట చేరుకోవడంతో ఆ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రధాన వీధిలో ఉంచిన వృక్షాన్ని మానుగా మలిచే ప్రక్రియను చేపట్టనున్నారు. ఈలోపే మొక్కులు చెల్లించేందుకు భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం చీర, రవిక, పసుపు కుంకుమలు సమర్పించారు.

ప్రత్యేక రైళ్లు నడపాలి

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం ఉత్సవాలు, పైడితల్లి సిరిమానోత్సవం నేపథ్యంలో నగరం మీదుగా ప్రత్యేక రైళ్లను నడపాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వాల్తేర్ డివిజన్ డీఆర్ఎం కార్యాలయానికి లేఖ రాశారు. భక్తులు, ప్రజల సౌకర్యార్థం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

క్రీడా పాఠశాల, అకాడమీల ఏర్పాటు చర్యలు

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాలో త్వరలో క్రీడా పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) ఎండీ పీఎస్.గిరీశ్ అన్నారు. ఆదివారం ఆయన నగరంలో పర్యటించారు. విజ్జీ మైదానంలో నిర్మాణంలో ఉన్న మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించారు. మైదానాన్ని ప్రారంభించేందుకు కలెక్టర్ రూ.10 లక్షలు మంజూరు చేశారని, పైడితల్లి పండగ నాటికి ప్రారంభించాలని సూచించారు. క్రీడాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో చర్చించారు. కబడ్డీ, ఖోఖో అకాడమీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు జడ్పీ అతిథి గృహం వద్ద ఆయనను జేసీ ఎస్.సేధు మాధవన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆర్డీవో దాట్ల కీర్తి, క్రీడాభివృద్ధి అధికారులు ఎస్.వెంకటేశ్వరరావు, జాన్ గాలియట్, సీపీడబ్ల్యూ ఇంజినీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో శాప్ ఎండీ గిరీశ్

మెరుగైన సేవలు అందించాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో మెరుగైన సేవలు అందించాలని మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గా నియమితులైన క్షత్రోతు బంగార్రాజును ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కోరారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం జిల్లా శాఖ నాయకులు ఆదివారం నగరంలోని ఎన్జీవో హోంలో ఎంపీ, ఛైర్మన్, డైరెక్టర్ రామకృష్ణనాయుడును సన్మానించారు. పంచాయతీరాజ్ ఛాంబర్లో గతంలో వీరంతా సేవలందించారని ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు వైవీబీ.రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి రాజారావు, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీముత్యాలరావు, జిల్లా నాయకులు సోమునాయుడు, భాస్కరనాయుడు, చిన్న పాల్గొన్నారు.



ఎంపీ, మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న పంచాయతీరాజ్ ఛాంబరు, సర్పంచుల సంఘం నాయకులు

పార్లమెంటరీ కమిటీ సభ్యుడిగా కలిశెట్టి

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్‌కుమార్‌సింగ్ ప్రకటించారు. కమ్యూనికేషన్స్, ఐటీ శాఖల కమిటీల్లో ఈయనకు స్థానం దక్కింది. ఆయా శాఖల్లో అమలవుతున్న వివిధ కార్యక్రమాల తీరుతెన్నులను సమీక్షించడంతో పాటు అవసరమైన మార్పులు, చేర్పులకు సంబంధించిన సూచనలు ఈ కమిటీ చేయనుంది. ఇందుకోసం అవసరమైన సందర్భాల్లో దేశంలోని వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. కలిశెట్టికి పార్లమెంటరీ కమిటీ సభ్యుడిగా అవకాశం దక్కడం పట్ల ఆయన అనుయాయులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

కరపత్రులతో యూటీఎఫ్ నాయకులు

విద్యావిభాగం, న్యూస్‌టుడే: పురపాలక ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అక్టోబరు 17 నుంచి పోరాటం చేస్తామని యూటీఎఫ్ ప్రకటించింది. జడ్పీలోని సంఘ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పోరాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రులను ఆవిష్కరించారు. 17న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 24న రాష్ట్ర కమిషనర్ కార్యాలయం వద్ద 24 గంటల నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యదర్శులు ఆర్.మోహన్‌రావు, ఎస్.కిశోర్‌కుమార్, వి.లక్ష్మి, ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

పెదమానాపురం టు కేరళ

పశువుల అక్రమ రవాణా ఉమ్మడి జిల్లాలో యథేచ్ఛగా సాగుతోంది.. ఒడిశా రాష్ట్రం నుంచి కేరళకు వయా మానాపురం మీదుగా జరుగుతోంది.. రాష్ట్రాల సరిహద్దులు దాటి, విదేశాలకు తరలించేస్తున్నారు. మార్గమధ్యలో అనధికార జంతు కబేళాలకు కొన్నింటిని చేరుస్తున్నారు. ధనదాహంతో వేలాది గోవులు, గేదెలను ముష్కరులు బలిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాల్లో పరిమితికి మించి పశువులను కుక్కి తీసుకుపోతున్నా.. నిత్యం ఈ దందా సాగుతున్నా.. మూగజీవుల వేదన ఎవరికీ పట్టడం లేదు. ఏటా రూ.కోట్లలో జరిగే ఈ వ్యాపారంపై 'ఈనాడు' పరిశీలనాత్మక కథనం.

ఈనాడు, విజయనగరం

ఒడిశా నుంచి పార్వతీపురం సంతకు తీసుకొచ్చిన పశువులు



ప్రత్యేక వాహనాల్లో..

రాజమహేంద్రవరం, జామి ప్రాంతాలకు చెందిన కొందరు వీటి రవాణాలో ఆరితేరిపోయారు. లారీ లాంటి ప్రత్యేక వాహనాల్లో రెండంతస్తుల్లా ఏర్పాటు చేసుకున్నారు. అందులో పశువులు నిలబడేలా కాకుండా వాటి కాళ్లు కొట్టి కట్టేస్తారు. సాధారణంగా 15-20 పట్టే వాహనంలో 60-70 వరకు కుక్కేస్తారు. వీటిని అక్కడకు చేర్చేందుకు సుమారు రూ.3 లక్షలు వసూలు చేస్తారని సమాచారం. కేరళ రాష్ట్ర సరిహద్దు దాటితే గమ్యస్థానానికి చేరినట్లేనని భావిస్తారు. అక్కడ వీటి రవాణాపై ఆంక్షలు లేవు.

ఇక్కడ రూ.250.. విదేశాల్లో రూ.6 వేలు..

దేశంలో కిలో రూ.250 నుంచి రూ.400 వరకు విక్రయించే పశుమాంసాన్ని అరబ్ దేశాల్లో రూ.6 వేలుకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. కేరళలో దీన్ని వేర్వేరుగా ప్యాక్ చేసి సముద్ర మార్గంలో విదేశాలకు తరలిస్తున్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ప్రతివారం రూ.5 కోట్ల లెక్కన ఏటా సుమారు రూ.260 కోట్ల వరకు అక్రమ వ్యాపారం జరుగుతున్నట్లు సమాచారం.

రెండు విధాలా రవాణా..

ప్రతి వారం జిల్లా నుంచి 8 వేల వరకు గోవులను రవాణా చేస్తుంటారు. శనివారం ఉదయం కొనుగోలు జరిగిన తర్వాత రాత్రి వేళల్లో వాహనాల్లోకి ఎక్కించి రవాణా చేస్తారు. విశాఖపట్నం, కాకినాడ, గొల్లప్రోలు, కత్తిపూడి, రాజమహేంద్రవరం, నూజివీడు తదితర ప్రాంతాలకు కాస్త నాసిరకం పశువులు, బాగున్నవి చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాలకు తరలిస్తారు. గమ్యస్థానానికి చేర్చితే ఒక ధర, దారిలో పోలీసులు పట్టుకున్నా సంబంధం లేకుంటే మరోలా రవాణా ఛార్జీలు వసూలు చేస్తుంటారు.

రవాణాకు వాహనంలోకి ఎక్కించిన పశువులు

కళ్లెం వేస్తాం.. రవాణా అడ్డుకుంటాం..

పశువుల వ్యాపారం చేసే అక్రమార్కులకు కళ్లెం వేసి రవాణాను అడ్డుకుంటాం. మూగజీవాలను హింసించి వాటిని వాహనాల్లోకి కుక్కి రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రతి నెలా నేర సమీక్ష సమావేశంలో సూచనలు చేస్తున్నా. జులై 16 నుంచి ఈ నెల 16 వరకు 11 కేసులు నమోదయ్యాయి. 475 పశువులు స్వాధీనం చేసుకున్నాం. అక్రమార్కులకు కింది స్థాయి అధికారులెవరైనా సహకరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా.

– వకుల్ జిందాల్, ఎస్పీ, విజయనగరం

నేడు స్వర్ణాంధ్రపై ప్రజాభిప్రాయసేకరణ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలో రూపొందించనున్న స్వర్ణాంధ్ర-2047 దార్శనిక పత్రం రూపకల్పనకు సంబంధించి సోమవారం ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించనున్నట్లు కలెక్టర్ అంబేడ్కర్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్ట రేట్ కార్యాలయంలో జరుగుతుందని, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

APICET-2024 SPOT ADMISSIONS

(for Admission into **MCA, MBA** *)*

Spot Admissions will be conducted for the left over/not reported/drop out/cancelled seats. The vacant seats are in **I MCA, MBA** will be filled by the college as per the guidelines issued by the Chairman, **APICET-2024**. The eligible candidates who have not taken admission in any college so far can attend institutional **SPOT ADMISSIONS** from **30-09-2024** to **07-10-2024**. Interested candidates are required to meet the Principal office with all original certificates, two passport size photos and two sets of all certificates photocopies.

- PRINCIPAL

ADITYA DEGREE & PG COLLEGE

Near RTC Complex, PSR Complex, VIZIANAGARAM.

Ph: 79970 86661, 79970 86662

ఉక్కు పరిశ్రమను రక్షించుకుందాం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని పార్టీలకు అతీతంగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని జనవిజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజీ పిలుపునిచ్చారు. విశాఖలో అక్టోబరు 2న జరిగే నిరసన ర్యాలీకి ప్రజలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు ఆదివారం గురజాడ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నీల తిలక్, హేమంత్, సూరిబాబు, రమేష్‌రాజు, నయీమ్, సత్యం పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్ ఆశయాలు గొప్పవి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆశయాలు గొప్పవని, ఆయన సిద్ధాంతాలు నచ్చి చాలా మంది నేతలు పార్టీలో చేరుతున్నారని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. ఇటీవల పార్టీలో చేరిన అవనాపు విక్రమ్, అవనాపు భావన తదితర నాయకులు ఆదివారం జిల్లాకు చేరగా.. జనసైనికులు, వీరమహిళలు, అభిమానులతో కలిసి స్వాగతం పలికారు. నగరంలోని వైకుంఠపురంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వితో కలిసి నాగమాధవి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. పైడితల్లిని దర్శించి పూజలు చేశారు. గురాన అయ్యలు, లోకం ప్రసాద్ పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న నాగమాధవి, విక్రమ్, భావన, యశస్వి, అయ్యలు తదితరులు

నిండు కుండల్లా జలాశయాలు

పెద్దగెడ్డలో పుష్కలంగా నీరు

బొబ్బిలి, న్యూస్‌టుడే: వర్షాలు విస్తారంగా కురవడంతో జలాశయాలు నిండు కుండల్లా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు ఇబ్బంది లేకుండా నీటి నిల్వలు చేరాయి. వట్టిగెడ్డ మినహా అన్ని జలాశయాల్లోనూ నీటి మట్టాలు ఆశాజనకంగానే ఉన్నాయి. జలవనరులశాఖ అధికారులు ఎప్పటికప్పుడు నిల్వలను సమీక్షించి.. అదనపు నీటిని నదుల్లోకి విడిచిపెడుతున్నారు.

సాగునీటికి ఇబ్బంది లేదు..

కావాల్సిన నీటి మట్టాలు కంటే అధికంగానే ఉన్నాయి. జలాశయాల్లో ప్రస్తుతం 4,296 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగుకు రెండు టీఎంసీలు ఉంటే సరిపోతుందని అధికారులు అంటున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు ఇబ్బంది లేదని ఇంజినీర్లు చెబుతున్నారు. పెద్దగెడ్డ, వెంగళాయ జలాశయాల్లో పూర్తిస్థాయి మట్టాలు ఉన్నాయి. ఈ ఏడాది సాగునీటికి ఇబ్బంది లేదని, ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని ఎస్ఈ రాజరాజేశ్వరి తెలిపారు.



సీపీఎస్ రద్దే ప్రధాన అజెండా

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఏకీకృత సర్వీసు నిబంధనల సాధన, సీపీఎస్ రద్దే ప్రధాన అజెండాగా ముందుకెళుతున్నట్లు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి (పీఆర్టీయూ) గాదె శ్రీనివాసులనాయుడు అన్నారు. విజయనగరంలో ఆదివారం నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల సదస్సులో ఆయన మాట్లాడారు. ఏకీకృత సర్వీసులపై గత అయిదేళ్లలో కదలిక లేదన్నారు. ఎమ్మెల్సీగా తనకు మళ్లీ అవకాశమిస్తే సాధనకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు నష్టం తెచ్చిన 117 జీవోను రద్దు చేయించి, ప్రభుత్వ విద్యావ్యవస్థ పటిష్ఠానికి పనిచేస్తానని చెప్పారు. పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.ఎం.గిరి ప్రసాద్, నాయకులు వి.కరుణానిధి మూర్తి, డి.గోపీనాథ్, బి.అప్పారావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.రవీంద్రనాయుడు, డి.శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు రాంబాబు, ఉత్తరాంధ్ర మీడియా ఇన్‌ఛార్జి బి.శివప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గాదె శ్రీనివాసులనాయుడు

'టెట్'కు పెరిగిన పోటీ

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అక్టోబరు 3 నుంచి 21 వరకు (11, 12 మినహా) కొనసాగుతాయి. ఈ మేరకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. గత ప్రభుత్వంలో వ్యవధి చాలక దూరమైన అభ్యర్థులు ఈసారి పోటీకి సిద్ధమవుతున్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరీక్షలకు మూడు నెలల వ్యవధి ఇవ్వడంతో ఈసారి పోటీ గణనీయంగా పెరిగింది. 22,889 మంది పోటీపడుతున్నారు. గత ప్రభుత్వంలో రెండు టెట్‌ల కంటే ఈ సంఖ్య ఎక్కువే. మార్చిలో నిర్వహించిన టెట్‌తో పోల్చినా అభ్యర్థులు రెండింతలయ్యారు. డీఎస్సీకి టెట్ మార్కుల వెయిటేజీ ఉండడంతో అభ్యర్థులు ప్రతి టెట్‌కు పోటీ పడుతుంటారు. వైకాపాలో టెట్‌కు, డీఎస్సీకి మధ్య తగిన వ్యవధి లేకపోవడం, నెల రోజుల్లోనే రెండు పరీక్షల షెడ్యూల్ ప్రకటించడంతో చాలా మంది అభ్యర్థులు పోటీకి దూరమయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి 8న టెట్ ప్రకటన జారీ చేశారు. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షల నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో 11,580 మంది మాత్రమే దరఖాస్తు చేశారు. తొలుత 2022లో నిర్వహించిన పరీక్షకు 17,373 మంది పోటీపడ్డారు.

శిక్షణలో డీఎస్సీ అభ్యర్థులు

పోస్టుల పెంపుతోనే..

అయిదేళ్లుగా డీఎస్సీ లేకపోవడంతో ఆశలు సన్నగిల్లిన అభ్యర్థులు భారీస్థాయిలో ఆందోళన చేయడంతో ఫిబ్రవరి 12న డీఎస్సీకి ప్రకటన జారీచేసి, మార్చి 15 నుంచి పరీక్షలకు షెడ్యూల్ ప్రకటించారు. కేవలం 284 పోస్టులకే ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలు రావడం, సమయం ఇవ్వాలని అభ్యర్థులు కోరడంతో వాయిదా పడింది. కొత్త ప్రభుత్వం పాత ప్రకటనను పూర్తిగా రద్దు చేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీకి ప్రకటన జారీ చేసింది. పోస్టుల సంఖ్యను 583కి పెంచింది. పోస్టులు పెరగడంతో టెట్ వెయిటేజీపై అభ్యర్థులు దృష్టి సారించినట్లు పోటీని బట్టి స్పష్టమవుతోంది.

గత రెండేళ్లలో ఇలా...		
సం.	దరఖాస్తులు	పరీక్ష రాసినవారు
2022	17,373	16,079
2024	11,580	10,429
2024	22,889	------

5 కేంద్రాల్లో పరీక్షలు

అయిదు కేంద్రాల్లో పరీక్షలకు ఏర్పాట్లు చేశాం. ఉదయం 9.30 గంటల నుంచి 12, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు రెండు సెషన్లుగా పరీక్షలు జరుగుతాయి. ఆన్‌లైన్ పరీక్షలు కావడంతో ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదు. హాల్ టికెట్‌తో పాటు ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డు తప్పనిసరి.

- ఎన్.ప్రేమకుమార్, జిల్లా విద్యాశాఖాధికారి

(c) eenadu

కాలువ నీరు.. శివారుకు చేరేదెప్పుడో?

ఫోకస్

తోటపల్లి జలాశయంలో పూర్తిస్థాయిలో నీరుంది. ప్రధాన కాలువల్లోనూ పుష్కలంగా ప్రవహిస్తోంది. కానీ శివారు ఆయకట్టు ప్రాంతాలకు అందని పరిస్థితి నెలకొంది. పాలకొండ మండలంలోని ఏడో బ్రాంచి పరిధిలోని తుమరాడ, తంపటాపల్లి, బుక్కూరు, అట్టలి, వాటపాగుతో పాటు పాలకొండ, సింగన్నవలస, కొండాపురం, లుంబూరు, గరుగుబిల్లి, ఓని, వడమ, పరుశురాంపురం, పీఆర్‌రాజుపేట, ఒకటో బ్రాంచి పరిధిలోని వీరఘట్టం మండలం తూడి, కిమ్మి, గడగమ్మ గ్రామాల పరిధిలో పంటపొలాలకు సాగునీరు చేరలేదు. దీంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువలు పూడికలు, పిచ్చిమొక్కలతో నిండిపోయి కనిపిస్తున్నాయి. అధికారులు వారాబందిని అమలు చేస్తే తమ ప్రాంతాలకు నీరు అందుతుందని పేర్కొంటున్నారు. దీనిపై డీఈ డి.రవికుమార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. కాలువల బాగుకు చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పాలకొండ



పాలకొండ మండలం లట్టలి కూడలి వద్ద అధ్వానంగా దర్శనమిస్తున్న కాలువ

బూర్జ వైపు వెళ్లే కాలువ పరిస్థితి ఇదీ..

బలిజిపేట మండలంలోని గళావల్లి, గంగాడ, నారన్నాయుడువలస, వంతరాం తదితర 15 గ్రామాల్లోని 5000 ఎకరాలకు సాగునీరందించే తోటపల్లి ఉప కాలువ అభివృద్ధికి దూరంగా ఉంది. రెండున్నర దశాబ్దాల క్రితం తవ్విన ఈ కాలువ పరిధిలో నారన్నాయుడువలస వద్ద గోతులు, పూడికలతో నిండిపోయింది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సాగునీరు విడుదల చేసినా.. కొన్నిరోజులకే నిలిపివేశారు. దీంతో గంగాడ, నారన్నాయుడువలస ఆయకట్టు దెబ్బతినే పరిస్థితి నెలకొంది. దీనిపై ప్రాజెక్టు జేఈ విశ్వేశ్వరనాయుడు మాట్లాడుతూ.. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల నీటిని నిలిపివేశామని, నెమలాం వద్ద గేటు ఉన్నందున సత్వరమే విడుదల చేస్తామన్నారు. నిధులు లేక కాలువను అభివృద్ధి చేయలేకపోయామన్నారు.

– న్యూస్‌టుడే, బలిజిపేట

మృత్యువులోనూ అన్యోన్యం

పది రోజుల వ్యవధిలో భార్యాభర్తల మృతి

– న్యూస్‌టుడే, కొమరాడ

ఎం.పార్వతి (పాతచిత్రం)

సుబ్బారావు (పాతచిత్రం)

వారిద్దరిదీ 20 ఏళ్లకు పైగా బంధం. కష్టమొచ్చినా.. కన్నీళ్లొచ్చినా ఒకరికొకరు తోడుగా నిలిచారు. ఇద్దరు పిల్లలతో సంతోషంగా ఉన్న వారిపై విధికి కన్నుకుట్టిందేమో.. పది రోజుల వ్యవధిలో భార్యాభర్తలను మృత్యు ఒడికి చేర్చింది. పిల్లలను ఒంటరిగా మిగిల్చింది.

ఈ హృదయ విదారక ఘటనతో కొమరాడ మండలంలో బట్టిమొగలివలసలో విషాదఛాయలు అలుముకున్నాయి. బట్టిమొగలివలసకు చెందిన ఎం.సుబ్బారావు(48), పార్వతి(42) దంపతులకు ఇద్దరు పిల్లలు పవన్, సంధ్యారాణి ఉన్నారు. సుబ్బారావు పోడు వ్యవసాయం చేస్తుంటారు. పార్వతి అంగన్‌వాడీ కార్యకర్తగా విధులు నిర్వర్తిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఇంటిపెద్ద అనారోగ్యానికి గురయ్యారు. పలు ఆసుపత్రులకు తీసుకెళ్లి చూపించినా ఫలితం లేకుండా పోయింది. చివరికి పది రోజుల క్రితం హఠత్తుగా మృతి చెందారు. తట్టుకోలేకపోయిన పార్వతి అస్వస్థతకు గురై మంచం పట్టారు. అప్పటి నుంచి పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. శనివారం ఆమె కూడా తుది శ్వాస విడిచారు. దీంతో పిల్లలు కన్నీరుమున్నీరవుతున్నారు.

పిల్లలను ఆదుకోవాలి..

పవన్ డిగ్రీ చదువుతున్నాడు. సంధ్యారాణి ఇంటర్మీడియట్ వరకు చదివింది. ఆర్థిక స్థోమత అంతంతమాత్రంగా ఉండటంతో చదువు మధ్యలోనే ఆపేసింది. ప్రస్తుతం తల్లిదండ్రుల మరణంతో ఇద్దరూ దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వారిని సిటు నాయకులు కొల్లి సాంబమూర్తి, గ్రామస్థులు ఓదార్చారు. ఆదుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదం.. రెండిళ్లలో విషాదం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: చర్చిలో ప్రార్థనలు చేసేందుకు ఓ పాస్టరు భార్యతో కలిసి ఇంటి నుంచి బయలుదేరారు. దూర ప్రాంతం నుంచి వచ్చిన స్నేహితుడికి ప్రకృతి అందాలు చూపించాలని మరో యువకుడు ద్విచక్ర వాహనంతో బయటకు వచ్చాడు. ప్రమాదవశాత్తూ వీరి వాహనాలు ఢీకొట్టుకోవడంతో ఇద్దరూ మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్సై నీలకంఠరావు వివరాల ప్రకారం.. కురుపాం మండలంలోని ఆగంగూడకు చెందిన బి.దుర్గారావు (49) దొంబిడిలోని విశ్వవాణి చర్చిలో పాస్టరుగా సేవలు అందిస్తున్నారు. ఈయన భార్య యేమిరి అంగన్వాడీ కార్యకర్త. ఇద్దరు కుమారులున్నారు. దంపతులిద్దరూ ద్విచక్రవాహనంపై చర్చికి వెళ్తున్నారు. ఇదే సమయంలో తిత్తిరి నుంచి ఆవిరిమానుగూడకు చెందిన బి.శ్రీను(22), స్నేహితుడితో కలిసి ద్విచక్రవాహనంపై ఎదురుగా వస్తున్నాడు. బల్లేరుగూడ కూడలి వద్ద ఈ రెండు వాహనాలు ఢీకొన్నాయి. దుర్గారావు, శ్రీనుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మొండెంఖల్లు పీహెచ్‌సీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బి.దుర్గారావు



బి.శ్రీను

(పాతచిత్రాలు)

తల్లికి అండగా ఉంటూ...

శ్రీను తండ్రి గతంలో మృతి చెందారు. దీంతో తల్లికి అండగా ఉంటూ గ్రామంలోనే వ్యవసాయం చేస్తున్నాడు. సీతంపేట మండలంలోని మండ గ్రామానికి చెందిన స్నేహితుడు ఆవిరిమానుగూడ వచ్చాడు. ఇద్దరూ తిత్తిరి గ్రామానికి వెళ్లి, తిరిగొస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీను మృతి విషయం తెలుసుకున్న తల్లి గుండెలవిసేలా రోదిస్తున్నారు.

ఘటనా స్థలంలో దెబ్బతిన్న వాహనం

విజయనగరంలోని పీఎస్‌ఆర్ పాఠశాలలో ఆదివారం జరిగిన టెక్నో ఫెస్ట్ అలరించింది. వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తరలివచ్చి ప్రాజెక్టులను ప్రదర్శించారు. డిప్యూటీ డీఈవో వెంకటరమణ, ఎంఈవో ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, విద్యావిభాగం

ఆదివాసీలకు అండ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పథకమైన 'జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్'ను అక్టోబరు 2న ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఆదిమ తెగలు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పించి, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే దీని ఉద్దేశం. దేశవ్యాప్తంగా వంద జిల్లాల్లో చేపడుతుండగా.. విజయనగరమూ ఎంపికైంది. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆరోజు జరిగే కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

II మండలాల్లో..

జిల్లాలో 11 మండలాల్లో 58 గ్రామాల్లో ఆదివాసీలు నివసిస్తున్నారు. ఎస్.కోట, గంట్యాడ, బాడంగి, బొబ్బిలి, బొండపల్లి, గజపతినగరం, గరివిడి, జామి, తెర్లాం, వేపాడ, మెంటాడ మండలాల్లో ఆయా గ్రామాలున్నాయి. ఈ పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. గిరిజనులు, ప్రభుత్వ శాఖల అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈమేరకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అంబేడ్కర్ ఆదేశించారు.

మండలం	గ్రామాలు
ఎస్.కోట	కొత్తపాలెం, పుణ్యగిరి
వేపాడ	గదబవలస
బాడంగి	ఆకులకట్ట
తెర్లాం	తమ్మయ్యవలస

అభిప్రాయ సేకరణ

ఇప్పటికే అమల్లో ఉన్న పీఎం జన్‌మన్ 2.0 కార్యక్రమం అమలుతీరుపై గిరిజనుల నుంచి ప్రధాని అభిప్రాయాలు తెలుసుకుంటారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలోని నాలుగు మండలాల్లో అయిదు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. వీటిలో ప్రత్యేక గిరిజన తెగల(పీవీజీటీ) సంక్షేమంతో పాటు ఈ తెగలు నివసించే గ్రామాల్లో విద్య, వైద్యం, ఆరోగ్యం, గృహనిర్మాణం, తాగునీరు, విద్యుత్తు, పౌష్టికాహారం, రహదారులు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇప్పటికే అధికారులు పర్యటించి ప్రతిపాదనలు రూపొందించారు. గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టి, గిరిజనులకు అవగాహన కల్పించారు. ఇక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించనున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణమూర్తి

ఐటీడీఏ సాధనకు ఐక్య పోరాటం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: షెడ్యూల్డ్ ప్రాంతం గుమ్మలక్ష్మీపురంలో ఐటీడీఏ ఏర్పాటుకు గిరిజనులు ఐక్యంగా పోరాటం చేయాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి పిలుపునిచ్చారు. గుమ్మలక్ష్మీపురంలోని యువత శిక్షణ కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికారుల సౌలభ్యం కోసం పార్వతీపురంలో ఐటీడీఏ కొనసాగించడం సరికాదన్నారు. పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో 66 శాతం గిరిజనులు ఉన్నారని, పార్వతీపురంలో 6 శాతం మాత్రమే స్థాయిలో సంతకాలు సేకరిస్తామన్నారు. నాయకులు మంగడు, సన్యాసిరావు, హైమావతి, రామకృష్ణ, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్/లైవ్)	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	118	206	216

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

పాచిపెంట, న్యూస్‌టుడే: మనస్తాపంతో ఓ గిరిజన వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పాచిపెంట మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకట సురేష్ వివరాల ప్రకారం.. పద్మాపురం గ్రామానికి చెందిన కె.రాము, జ్యోతి(25) బడ్డీకొట్టు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరిద్దరికీ ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. ముగ్గురు పిల్లలున్నారు. భర్త బాధ్యత లేకుండా తిరుగుతున్నాడని ఆమె పలుమార్లు గొడవపడింది. ఎప్పటికీ మార్పు రాకపోవడంతో శనివారం రాత్రి ఇద్దరి మధ్య మళ్లీ వాగ్వాదం చోటుచేసుకుంది. ఈక్రమంలో మనస్తాపానికి గురైన జ్యోతి అందరూ నిద్రిస్తున్న సమయంలో వంటగదిలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. అర్ధరాత్రి తర్వాత మెలకువొచ్చిన రాము విగతజీవిగా కనిపించిన భార్యను చూసి ఇరుగుపొరుగు వారిని పిలిచాడు. అప్పటికే ఆమె మరణించింది. ఆమె తల్లిదండ్రులు లక్ష్మి, తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆదర్శప్రాయుడు శ్రీరాముడు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: శ్రీరామాయణ శంఖారావం పేరుతో వాల్మీకి రామాయణంపై రామనారాయణంలో జరుగుతున్న మహా సదస్సు ఆదివారంతో ముగిసింది. చివరిరోజు బృహత్ ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ, జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి, అంతర్వేది కృష్ణమాచార్యస్వామి, సంతోష్‌కుమార్ ప్రణవానందదాస్, అశీష్ తదితరులు రామాయణంలోని విలువలను వివరించారు. శ్రీరాముడు ఆదర్శనీయుడని, ప్రజలంతా ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు మాట్లాడుతూ నారాయణం ట్రస్టు సభ్యులు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. సినీ నటుడు సాయికుమార్ మాట్లాడుతూ రామాయణం, మహాభారతం, భాగవత శ్లోకాలు, భగవద్గీత పద్యాలు ధర్మమార్గాన్ని సూచిస్తాయన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు తెలియజేయాలని కోరారు. అనంతరం నిర్వాహకులు అతిథులను సత్కరించారు.

సాయికుమార్, నాగఫణిశర్మ తదితరులకు సత్కారం

విద్యార్థిని చికిత్సకు ఉపాధ్యాయిని రూ.లక్ష సాయం

జామి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని చికిత్స నిమిత్తం కుమరాం కస్తూర్బా విద్యాలయంలో కంప్యూటర్ ఉపాధ్యాయినిగా చేస్తున్న గౌరీమాధవి రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. ఈ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న జి.శ్రీలక్ష్మి ఇటీవల చిన్నాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం తగరపువలసలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పేద కుటుంబానికి చెందిన ఈ విద్యార్థిని చికిత్సకు ఆర్థిక భరోసా కల్పించడానికి గౌరీమాధవి ముందుకొచ్చారు. తన తండ్రి, విశ్రాంత ఉపాధ్యాయుడు చుక్క సూరిదేముడు, భర్త వెంకట శ్రీను, సోదరి రూప, ఆమె భర్త రవితేజ తదితర కుటుంబ సభ్యుల సహకారంతో రూ.లక్ష సేకరించారు. ఈ నగదును శనివారం రాత్రి తగరపువలసలోని ఆసుపత్రికి వెళ్లి బాధితురాలి తల్లి వరలక్ష్మికి అందజేశారు.

విద్యార్థిని కుటుంబానికి నగదు అందిస్తున్న గౌరీమాధవి

WANTED SPECIAL TEACHERS
SAIKOR SCHOOL OF KNOWLEDGE

We are looking for enthusiastic, Innovative and qualified teachers for handling specially abled children in the fields of HI,IC and VI

Posts:
1. Special Educator for Intellectual Challenged Children - 1 Post
2. Special Educator for Hearing Impaired Children and Speech Theraphy - 1 Post
3. Special Educator for Visually Impaired Children - 1 Post

Gender: Male or Female

Note:
The candidate should have Competitive Knowledge in respective field Attractive Salary and accommodation on Mutual Nagotiations

Contact:
CAMPUS CHALLENGE,Konada Junction,Kotha Kopperla(Village), Pusapatirega(Mandal), Vizianagaram(District)
Cell: 8790366699 Website: www.campus-challenge.org

ఒడిసిపట్టి.. సిరులు పండించి

సాలూరు, మక్కువ ఏజెన్సీ ప్రాంతాల్లో కొండలపై సిరుల పంట పొరా అనిపించేలా కనువిందు చేస్తోంది. కొదమ, నంద, దుగ్గేరు, కొఠియా గ్రామాల పరిధిలో వరి పంట సాగుతో అక్కడి కొండలు పచ్చని పైరుతో దర్శనమిస్తున్నాయి. ఇక్కడి గిరిజన రైతులు బండరాళ్లను గట్టులుగా చేసి చిన్నచిన్న పొలాలుగా తయారుచేసి సాగు చేపడుతున్నారు. పైనుంచి వస్తున్న ఊట నీటిని ఒడిసిపట్టి.. పొలాలకు మళ్లిస్తున్నారు. మంచి దిగుబడులు సాధిస్తున్నామని చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, మక్కువ

కోటదుర్గ ఉత్సవాలకు విరాళాలు

ఏర్పాట్లపై చర్చిస్తున్న కమిటీ సభ్యులు

పాలకొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొండలో కోటదుర్గమ్మ పండగను వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్ణయించింది. ఆదివారం పి.కొండలరావు ఆధ్వర్యంలో సభ్యులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. నాగవంశంచేది కూడలిలో యాత్ర నిర్వహించనున్నామన్నారు. నిధుల కొరత లేకుండా పది రోజుల పాటు నిర్వహణకు కొండలరావు, తెదేపా పట్టణాధ్యక్షుడు జి.సంతోష్, రుద్రకోటేశ్వరరావు, డి.వెంకటరమణ, నందాన రమేష్, మార్వాడీలు రూ.50 వేల చొప్పున, శిల్లా గుప్తా, గార దుర్గారావు రూ.25 వేల చొప్పున, సారిపల్లి సంతోష్, గోవింద్ చెరో రూ.20 వేలు, సంతోష్ రూ.10 వేలు విరాళంగా ప్రకటించారు.

విజయనగరం ఉత్సవాల నేపథ్యంలో విద్యుత్తు దీపాలతో వెలుగులీనుతున్న పైడితల్లి ఆలయం

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ఇక క్రీడా పండగ

ప్రతిపాదిత పనులివీ..

★ నగరంలో రాజీవ్ మైదానం 9 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇందులో ఖోఖో, కబడ్డీ, హ్యాండ్‌బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ ట్రాక్‌లు, బాక్సింగ్, బ్యాడ్మింటన్ కోర్టులున్నాయి. టెన్నిస్ కోర్టు నిర్మాణంలో ఉండగా, సింథటిక్ బాస్కెట్‌బాల్ కోర్టు కోసం తాజాగా ప్రతిపాదనలు చేశారు. గ్యాలరీ కిందున్న గదులను వివిధ రకాలుగా వినియోగించేందుకు సిద్ధం చేయనున్నారు. ★ 72 ఎకరాల విస్తీర్ణంలో విజ్జీ మైదానముంది. ఇందులో రూ.6 కోట్లతో నిర్మించిన మల్టీ పర్పస్ ఇండోర్ మైదానం త్వరలో అందుబాటులోకి రానుంది. గత ప్రభుత్వం నిలిపివేసిన రాష్ట్ర క్రీడా పాఠశాల నిర్మాణ పనులను ప్రారంభించేందుకు దృష్టి సారిస్తున్నారు. ఇక్కడ ప్రస్తుతం ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, స్కేటింగ్, తైక్వాండో, యోగా, ఫుట్‌బాల్ కోర్టులతో పాటు అథ్లెటిక్స్, సైక్లింగ్ ట్రాక్‌లున్నాయి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న క్రికెట్ పిచ్ కూడా ఉంది.

విజయనగరం విజ్జీలో మల్టీ పర్పస్ మైదానం

బాస్కెట్‌బాల్, సింథటిక్ కోర్టులు.. హాకీ ట్రాక్.. సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్.. రెసిడెన్షియల్ ఆర్చరీ, వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్ అకాడమీలు.. వీటన్నింటితో పాటు క్రీడాకారులకు పూర్తిస్థాయిలో వసతులు.. విద్యలనగరంలో క్రీడారంగం అభివృద్ధిలో భాగంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలివి.. ఏర్పాటుకు యంత్రాంగం సైతం సిద్ధమైంది.. త్వరలోనే సంబంధిత పనులు పట్టాలెక్కే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, విజయనగరం క్రీడావిభాగం

మరిన్ని..

విజ్జీలో ఖేలో ఇండియా పథకంలో భాగంగా బాక్సింగ్ హాల్ నిర్మించారు. త్వరలో ఇక్కడ బాక్సర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. కేంద్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాయ్) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్ల పేరుతో ఆర్చరీ, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్ రెసిడెన్షియల్ అకాడమీల ఏర్పాటుకు వివరాలివ్వాలని ఇప్పటికే ఆదేశించింది. అలాగే రూ.10 కోట్లతో హాకీ, సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్‌లు కూడా నిర్మించాలనే ప్రతిపాదనలున్నాయి. డీఎస్ఏ ఇండోర్ మైదానం ప్రాంగణంలో ఉన్న ఖోఖో, కబడ్డీ అకాడమీని మళ్లీ తెరవనున్నారు. ఇప్పటికే నివేదిక పంపించినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఈ రెండూ అందుబాటులోకి వస్తే 16- 20 ఏళ్ల వయసుగల వారికి శిక్షణ ఇస్తారు.

గత ప్రభుత్వంలో ఇలా..

గత ప్రభుత్వ హయంలో క్రీడా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది. 2014లో తెదేపా ప్రభుత్వం ప్రారంభించిన మల్టీపర్పస్ మైదానం నిర్మాణ పనులు 90 శాతం పూర్తి కాగా.. వైకాపా వచ్చాక మిగిలిన 10 శాతం పూర్తిచేయలేకపోయింది. రూ.కోట్లతో నిర్మించిన పలు క్రీడా కోర్టులను పక్కనెట్టేసింది. శిక్షకులను సైతం తీసేసింది. ఉత్తరాంధ్రకే తలమానికంగా నిలుస్తుందని భావించిన క్రీడా పాఠశాలను ఎత్తేసింది. చీపురుపల్లి, రాజాం, నెల్లిమర్ల, ఎస్.కోట, బొబ్బిలి, గజపతినగరం, పార్వతీపురం, కురుపాం, పాలకొండ, సాలూరు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయాల్సిన క్రీడా వికాస కేంద్రాల ఊసెత్తలేదు. వీటన్నింటినీ తిరిగి ప్రారంభించనున్నారు.

ప్రణాళికలు సిద్ధం..

ఇప్పటికే వివిధ రకాల ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు వస్తే పనుల ప్రారంభానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. అధునాతన ట్రాక్‌లు, పూర్తిస్థాయి వసతులతో అకాడమీలు రానున్నాయి. విజ్జీలో సర్.విజ్జీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నాం. గతంలో ఆగిపోయిన నిర్మాణాలను తిరిగి ప్రారంభిస్తాం.

– ఎన్.వెంకటేశ్వరరావు, క్రీడా అధికారి, విజయనగరం

EENADU eClassifieds

BUSINESS SERVICES

BATH CLEANING

శ్రీ కనకదుర్గ హాస్ క్లీనింగ్ సర్వీస్ మీ ఇంటి పద్ధతి పద్ధతి పరిశుభ్రంగా సకాలంలో చేయబడును. (టాయిలెట్, హౌస్, సోఫాసెట్, వస్త్ర గ్లాస్, వాటర్ ట్యాంక్ Etc.,) ✆ 8520801641, 9959138591.

HEALTH & CARE

AYURVEDIC

డా॥ కె.ప్రసాదరావు M.D (Ay.) గారి సమగ్ర ఆయుర్వేద క్లినిక్ : దీర్ఘకాల వ్యాధులకు ఉత్తమ చికిత్స అందించబడును. Cont : R&B గెస్ట్ హౌస్ దగ్గర, SBI ATM వెనుక, విజయనగరం. ✆ 9491930633.

REAL ESTATE

FLAT FOR SALE

VZM - RK టౌన్‌షిప్‌లో RK టవర్స్‌లో గవర్నమెంట్ కాలేజ్ దగ్గర 3rd ఫ్లోర్‌లో 2 B/R 1080 Sft. Flat కార్ పార్కింగ్‌తో ఆమ్మకమునకు కలదు. సంప్ర : 9966514213.

PLOT FOR SALE

VZM- VSP మైవే అయినాడ 5th బెటాలియన్ దగ్గర పెంటసే ఇంటిని కట్టుకునే VMRDA ప్లాట్లు అతితక్కువ ధరలో బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 9971116164.

బొబ్బిలి-రామభద్రపురం మైవే ఆనుకొని 340 గజాల స్థలం అమ్మకానికి కలదు. డైరెక్ట్ పార్టీస్ ఓన్లీ ✆ 9996298999.

గుణం: 4999/- మాత్రమే. VZM - గజపతినగరం (NH-43) మైవేకి 3 KM దూరంలో స్థలములు మరియు జమ్ము జంక్షన్, గునుపూరుపేట దగ్గర ఉడా ప్లాట్స్ (గుణం 10999/-) కలవు. ✆ 8074200925.

TO LET

COMMERCIAL

బొబ్బిలి టౌన్ RTC కాంప్లెక్స్, హోండా షోరూం ప్రక్కన 1300 Sq. షాపు అన్నిసౌకర్యాలతో అద్దెకు కలదు. Cont: 9949812686, 6302249259.

JOBS

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు పుష్పములు / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు పర్సన్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

30 మందికి పంట చేయుటకు అనుభవం కలిగిన ఆవ పంట మనిషి పండిపోయేలా కావలెను. 12 నేలు జీతం, వసతి, భోజన సదుపాయం కలదు. కైలాసగిరి మైదాన్ ✆ 7093485792.

త్రినేత్ర హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 16 K. ✆ 85209 80099, 85208 74499.

ప్రమాణ రియల్ ఎస్టేట్ కంపెనీ హైదాగ్ & శ్రీకాకుళంలో పనిచేయుటకు టీమ్ లీడర్స్ & ప్రమోటర్స్ కావలెను. అర్హత 10 to డిగ్రీ పాస్ (or) ఇంజినీర్ 12 K to 25 K ఇంటర్వ్యూ 30th శ్రీకాకుళం Cont : 89'9693509.

Receptionist and Waiter Jobs at Hotel Winsar Park, Opp KGH, Vizag. బాయ్స్ & గర్ల్స్ కావలెను: Interview at 10 am all days : బాయ్స్‌కు వసతి భోజనం M: 9849581868.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే బాధ్యుడాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 90008 66020

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి	- 80085 74367
గజపతినగరం	- 80085 74332
రాజాం	- 80085 74308
గరివిడి	- 80085 74348

? కొత్తరేగ గ్రామంలో కాలువలు పాడై వర్షం నీరు వీధుల్లోకి వస్తోంది. - **స్థానికులు**

● నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తాం. - **రమేష్, ఏఈ రామభద్రపురం**

– **న్యూస్‌టుడే, రామభద్రపురం**

? గుజ్జంగివలస శ్మశానవాటిక రహదారి అధ్వానంగా ఉంది. - **స్థానికులు**

● నిధుల కోసం ప్రతిపాదనలు పంపాం. - **కామేశ్వరరావు, ఏపీవో, గుర్ల**

– **న్యూస్‌టుడే, గుర్ల**

? గజపతినగరం నుంచి మెంటాడ వెళ్లే రహదారి పురిటిపెంట వద్ద గోతులమయంగా మారింది. - **గ్రామస్థులు**

● మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాం. - **నరసింహమూర్తి, ఏఈ, ఆర్‌.భ.శాఖ**

– **న్యూస్‌టుడే, గజపతినగరం**

? నీలావతి గ్రామంలో వ్యర్థాలను రహదారి పక్కన వేస్తున్నారు. దుర్గంధంతో అవస్థలు పడుతున్నాం. - **స్థానికులు**

● పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **భానోజీరావు, ఈవోపీఆర్డీ**

– **న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం**

చెత్త తొలగింపు

స్వచ్ఛతకు వందనం

తెర్లాం: సుందరాడ ప్రాథమికోన్నత పాఠశాలకు ఎదురుగా చెత్త, పనికిరాని మొక్కలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని 'మేమున్నాం.. మీకుతోడు'గాకు ఫిర్యాదు చేశారు. సమస్యను కార్యదర్శి మహేశ్‌ దృష్టికి తీసుకెళ్లగా చెత్త, పూడిక తొలగింపు పనులు చేపట్టారు.

పరిశుభ్రత పనులు

రామభద్రపురం: రామభద్రపురం ఎస్సీ కాలనీలో మురుగుతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఈవో సూరిబాబు స్పందించారు. సర్పంచి ఆర్‌.ఈశ్వరరావు ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు చేపట్టారు.

బాధ్యతల స్వీకరణ

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి ఎక్సైజ్‌ సీఐగా వి.చిన్ననాయుడు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన మురళీధర్‌ ఎచ్చెర్లకు బదిలీపై వెళ్లారు. బీమిలిలో ఎస్సైగా విధులు నిర్వర్తించిన చిన్ననాయుడు ఉద్యోగోన్నతిపై వచ్చారు.

ఎంఎస్‌ఎంఈ ఛైర్మన్‌కు అభినందనలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి నియోజకవర్గ కూటమి నాయకులు ఆదివారం విశాఖలో ఎంఎస్‌ ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్‌ ఛైర్మన్‌ తమ్మిరెడ్డి శివశంకర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి జి.అప్పలస్వామి, నాయకులు పి.మనోజ్‌కుమార్‌ తదితరులు ఉన్నారు.

అంతర్‌ జిల్లాల పోటీలకు ఎంపిక

తెర్లాం, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో జరగనున్న అంతర్‌ జిల్లాల బాల్‌బ్యాడ్మింటన్‌ పోటీలకు జిల్లా జట్ల ఎంపికను ఆదివారం నెమలాం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. పీడీలు సింహాచలం, శ్రీనివాసరావు, జిల్లా బాల్‌బ్యాడ్మింటన్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మందుగుండు సామగ్రి అమ్మితే చర్యలు

రామభద్రపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో అక్రమంగా మందుగుండు సామగ్రి విక్రయిస్తే చర్యలు తప్పవని సీఐ నారాయణరావు, ఎస్సై ప్రసాదరావు హెచ్చరించారు. ఆదివారం నర్సిపురంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు.

మద్యం విక్రేత అరెస్టు

మెంటాడ: చింతలవలస గ్రామంలో మద్యం గొలుసు దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్ట్‌ చేసినట్లు ఆంధ్ర ఎస్సై సీతారాం ఆదివారం తెలిపారు. అతని వద్ద నుంచి 20 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ఆదివాసీ జిల్లా సదస్సుకు పిలుపు

మెంటాడ, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో సోమవారం జరగనున్న ఆదివాసీ జిల్లా సదస్సుకు పెద్ద ఎత్తున గిరిజనులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘ జిల్లా కన్వీనర్, కో కన్వీనరు టి.సోములు, ఆర్‌.భాస్కరరావు కోరారు. ఆదివాసీలు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలు, ఐటీడీఏ కార్యాలయం ఏర్పాటు గురించి ఈ సదస్సులో చర్చిస్తామన్నారు.

కళల నిలయానికి రక్షణ కరవు

ఏళ్ల గడుస్తున్నా.. చీపురుపల్లి ప్రభుత్వ బాలభవన్‌ కేంద్రం ప్రహరీ నిర్మాణానికి నోచుకోవడంలేదు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు ఇక్కడకు వచ్చి నృత్యం, సంగీతం తదితర అంశాల్లో శిక్షణ పొందుతుంటారు. ప్రహరీ లేకపోవడంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. గోడ నిర్మాణానికి చర్యలు చేపడతామని మండల ఇంజినీరింగ్‌ అధికారి డి.రమేష్‌ చెప్పారు. – **న్యూస్‌టుడే, చీపురుపల్లి**

రాజాంలో 20న పద్యపఠన పోటీలు

రాజాం, న్యూస్‌టుడే: విద్యార్థులకు తెలుగు సాహిత్యంపై మక్కువ పెంచేందుకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో వచ్చేనెల 20న రాజాంలో పద్యపఠన పోటీలు నిర్వహించనున్నట్లు కేంద్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీవీ.రమణమూర్తి తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 1-10 తరగతుల వారు పోటీల్లో పాల్గొనాలని కోరారు.

రహదారులు లేక.. అవస్థలు తీరక

కొప్పలరవలస - రుషింగి రోడ్డు దుస్థితి..

దేశానికి పట్టుకొమ్మల్లాంటి పల్లెల అభివృద్ధిని గత పాలకులు పూర్తిగా విస్మరించారు. రాజాం నియోజకవర్గంలోని పలు గ్రామాలు సమస్యల నుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంతోనైనా ఇక్కట్లు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

– **న్యూస్‌టుడే, సంతకవిటి, వంగర, రాజాం గ్రామీణం**

ఇదీ పరిస్థితి..

● సంతకవిటి మండలం చిత్తారపురం పంచాయతీ గార్నాయుడుపేట - జీఎన్‌పురం పంచాయతీ పనసపేట గ్రామాల మధ్య సాయన్న గెడ్డ వరకూ రోడ్డు సౌకర్యం లేదు. వర్షాకాలంలో వరదనీటిలోనే రాకపోకలు చేయాల్సిన పరిస్థితి. ● సిరిపురం పంచాయతీ యాగాటిపేటకు పూర్తిగా రహదారి సౌకర్యం లేదు. పొలం గట్లపై రాకపోకలు చేస్తుంటారు. ● గోవింద పురం పంచాయతీ నారం రాజపురం గ్రామానికి మట్టి రోడ్డు ఉంది. వర్షాకాలంలో బయటకు వెళ్లాలంటే కి.మీ. మేర నడుచుకుంటూ వెళ్లాల్సిన ● కొండగూడెం పంచాయతీ మాధవరాయపురం, వాసుదేవపట్నం పంచాయతీ రంగరాయపురం, తదితర గ్రామాలకు నేటికీ శాశ్వత దారులు లేవు. ● వంగర మండలం కొప్పలరవలస - రుషింగి, బంగారువలస - రాజులగుమ్మడ, లక్ష్మీపేట - కొత్తవలస, కొప్పర - బంగారువలసచ, కొండశేఖరాపల్లి గ్రామాల మధ్య దారులు అభివృద్ధికి నోచుకోలేదు. ● రాజాం మండలం బొద్దాం - కొటారిలక్ష్మిపురం, పెనుబాక - శ్యామ్‌పురం గ్రామాల మధ్య ఇదే పరిస్థితి.

ప్రణాళికలు సిద్ధం చేశాం..

రాజాం నియోజకవర్గంలోని సంతకవిటి, వంగర, రాజాం, రేగిడి మండలాల్లోని శివారు గ్రామాలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ పథకం నిధులతో రహదారుల సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

– **జయప్రకాష్, పంచాయతీరాజ్‌ డీఈఈ**

గార్నాయుడుపేట - పనసపేట గ్రామాల మధ్య ఇలా..

అంగన్‌వాడీ కేంద్రానికి దారేదీ?

గంట్యాడ మండలంలోని పెదవేమలి జిల్లా పరిషత్తు పాఠశాలకు వెళ్లే దారిలో అంగన్‌వాడీ కేంద్రానికి అనుకొని ఉన్న వేదికతో అవస్థలు పడుతున్నామని తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవనం ద్వారానికి ఎదురుగా ఉండటంతో గర్భిణులు, చిన్నారులు కేంద్రంలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వేదిక దిమ్మె తొలగించాలని పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని వాపోతున్నారు. కార్యదర్శి తవుడు వద్ద ప్రస్తావించగా.. ఐసీడీఎస్‌ అధికారులతో మాట్లాడి వేదిక తొలగించేలా చూస్తామన్నారు.

– **న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం**

అసౌకర్యాల కాలనీ

బొబ్బిలి మండలంలోని కారాడ రెల్లివీధి కాలనీలో ఇళ్లు శిథిలావస్థకు చేరాయి. గోడలు బీటలు వారి.. పైకప్పు పెచ్చులూడి పడుతోంది. ఎప్పుడు కూలిపోతాయోనని నివాసితులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ఎమ్మెల్యే బేబినాయన గ్రామంలో నిర్వహించిన సభలో కొత్తగా ఇళ్లు మంజూరు చేయాలని కాలనీవాసులు కోరారు. వర్షాలకు కారిపోయి సామగ్రి తడిసిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ సమస్యలన్నీ పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. – **న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం**

అధ్వానంగా ప్రధాన మార్గం

విజయనగరం - పాలకొండ ప్రధాన రోడ్డు నుంచి జి.అగ్రహారం, బాగువలస, వెదుళ్లవలస, బిళ్లలవలస మీదుగా గరివిడి-గర్భాం ప్రధాన రహదారిని కలిపే 14.95 కి.మీ పొడవు రోడ్డును అభివృద్ధి చేసేందుకు రూ.8.76 కోట్లతో 2023 డిసెంబరులో పనులు ప్రారంభించారు. తొమ్మిది నెలలు గడిచినా పనులు పూర్తి కాలేదు. పాత రోడ్డును తవ్వేసి రాళ్లు పరిచి వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. త్వరలో గుత్తేదారుతో పనులు ప్రారంభించి.. పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని ఏఈఈ హరికృష్ణ తెలిపారు.

– **న్యూస్‌టుడే, గరివిడి**

కూలిన గోడలు.. బీటలువారిన పునాదులు

కూలిపోయిన ఇంటి గోడ

బొబ్బిలి పట్టణంలోని రామన్నదొరవలస జగనన్నకాలనీ - 1, 2 లేఅవుట్లలో సుమారు 2,300 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు. మూడేళ్లవుతున్నా.. పనుల్లో పురోగతి లేదు. ఏడాదిగా నిర్మాణాలు మందగించాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కొన్ని ఇంటి గోడలు పడిపోయి కనిపిస్తున్నాయి. మరికొన్ని ఇళ్ల పునాదులు బీటలు వారాయి. నిర్మించిన నీటి కుండీలు వృథాగా ఉన్నాయి. అమర్చిన విద్యుత్తు నియంత్రికలు.. అందులోని రాగితీగలు సైతం దొంగల పాలవుతున్నాయి. పలు చోట్ల తవ్విన బోర్లు పనిచేయడం లేదని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. ఇక్కడ నివసించడానికి లబ్ధిదారులు భయపడుతున్నారు. ఈ విషయమై ఏఈ సూర్యనారాయణ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా.. నిర్మాణాలు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బోర్ల దుస్థితిని పురపాలక అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. – **న్యూస్‌టుడే, బొబ్బిలి**

నియంత్రికలో రాగి చోరీకి గురైన వైనం

ఎమ్మెల్యేను కలిసిన డీఎస్పీ

కళాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఎస్పీ

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌.రాఘవులు ఆదివారం ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావును రాజాంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని శాంతి భద్రతల పరిరక్షణపై ఎమ్మెల్యే డీఎస్పీతో చర్చించారు.

దేవుదలలో చోరీ

రేగిడి, న్యూస్‌టుడే: మండలంలోని దేవుదలలో చోరీ జరిగింది. స్థానికంగా నివాసముంటున్న పి.కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 7న హైదరాబాద్‌ వెళ్లారు. ఇంకా రాలేదు. ఈలోపు కిటికీల గ్రిల్స్‌ తొలగించి ఉండడాన్ని బంధువులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. క్లూస్‌ టీం చేరుకుని వివరాలు సేకరించింది. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నీలావతి తెలిపారు.

ఇసుక ట్రాక్టరు పట్టివేత

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: వేగావతి నది నుంచి అక్రమంగా ట్రాక్టరుతో ఇసుక తరలిస్తుండగా ఎం.బూర్జివలస వద్ద పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై జి.భాస్కరరావు ఆదివారం తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఆయాలకు జీతాలు చెల్లించాలి

గజపతినగరం: పాఠశాలల్లో పని చేసే ఆయాలకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని సిటు జిల్లా నాయకురాలు వి.లక్ష్మి అన్నారు. గజపతినగరం మండలానికి చెందిన ఆయాలతో సమావేశమయ్యారు. ఇటీవల రాజకీయ ఒత్తిడి ఎక్కువ అవుతుందన్నారు.

1న చెకుముకి పోటీలు

గరివిడి: జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రంలో అక్టోబరు 1న మండలస్థాయి చెకుముకి పోటీలు నిర్వహించనున్నట్లు జేవీవీ బాధ్యుడు సత్యశ్రీనివాస్‌ తెలిపారు. ప్రతిభ కనబరచిన వారిని జిల్లాస్థాయికి పంపిస్తామన్నారు.

'టీసీలు తీసుకోమని బెదిరిస్తున్నారు'

బొబ్బిలి: సీబీఎం బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను టీసీలు తీసుకోమని.. పట్టణానికి చెందిన వైకాపా నాయకులు బెదిరిస్తున్నారని వామపక్ష నేతలు ఆరోపించారు. ఆదివారం పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. పాఠశాల స్థలాన్ని కొనుగోలు చేసిన, విక్రయించిన వారిని అరెస్టు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.లక్ష్మునాయుడు, సీపీఐ నాయకులు కె.అప్పన్న, ఎం.శ్రీనివాసరావు డిమాండు చేశారు.

గణితంతో మంచి భవిష్యత్తు

బొబ్బిలి: గణితంతో మంచి భవిష్యత్తు ఉంటుందని మానవ హక్కుల వేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు డా.సీహెచ్‌.శారద అన్నారు. స్థానిక కళాభారతిలో యూసీమాస్‌ శిక్షణ కేంద్రం వార్షికోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కళింగ వైశ్యసంఘ అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, సంస్థ ప్రబంధకుడు శ్రీకాంత్‌భూషణ్‌ పాల్గొన్నారు.

జీవో రద్దుకు డిమాండు

రాజాం: భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిలిపేస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పి.శంకరరావు డిమాండు చేశారు. ఆదివారం రాజాంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబరు 1న ఆర్‌డీవో కాంప్లెక్స్‌ నుంచి కార్మికశాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. నాయకులు జగన్మోహనరావు, పి.విశ్వనాథం, ఎం.త్రినాథ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

బొండపల్లి: స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలను నిర్వహించినట్లు ఎంఈవో శోభారాణి, ఏవీ రమణ తెలిపారు. జి.రోజా, డి.ఉమాశ్రీ, డి.సురేంద్ర, ఎస్‌.హేమలత, పి.నక్షత్రక విజేతగా నిలిచారు. వీరిని జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు.

బోధనేతర పనులతో ఆటంకం

మాట్లాడుతున్న జేసీ రాజు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బోధనేతర పనులతో విద్యాబోధనకు అంతరాయం ఏర్పడుతోందని ఏపీటీఎఫ్‌ రాష్ట్ర అకడమిక్‌ కన్వీనర్‌ జేసీరాజు అన్నారు. ఆదివారం ఎన్‌జీవో హోంలో నిర్వహించిన జోనల్‌ సమావేశంలో ఆయన మాట్లాడారు. శిక్షా సప్తాహ్, స్వచ్ఛతా పక్వాడా వంటి పనులు అప్పగించడంతో బోధన కుంటుపడుతుందన్నారు. ఒక దేశం - ఒకే విద్యావిధానాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వాలు ఆలోచించాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు జోగినాయుడు, సీపీఎస్‌ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య పాల్గొన్నారు

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ఉపాధ్యాయులతో సంస్థ ప్రతినిధులు

రాజాం, న్యూస్‌టుడే: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న గురువులను మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాజాంలో సన్మానించారు. బొత్స జానకిరామ్, ఎస్‌.జయకృష్ణ, ఎం.శ్రీరాం, పి.కృష్ణవేణి, ఎన్‌.ఉషారాణి, వై.సీతంనాయుడు ఇటీవల పురస్కారాలు పొందారు. ఈ సందర్భంగా వారికి దశ్శాలువాలు కప్పి జ్ఞాపికలు అందించారు. వారి సేవలను సంస్థ అధ్యక్షుడు సాయిప్రశాంత్‌కుమార్, పి.సూర్యారావు, శాశపు సత్యనారాయణ తదితరులు కొనియాడారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మర్యాదపూర్వక కలయిక

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు వైవీబీ.రాజేంద్రప్రసాద్, రాష్ట్ర అధ్యక్షురాలు వి.లక్ష్మీముత్యాలరావు తదితరులు ఆదివారం తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి ఆశోక్‌గజపతిరాజును బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి గేదెల రాజారావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులున్నారు.

ఘనంగా అష్టకలశ స్నపన మహోత్సవం

స్వామివారి పట్టు పవిత్రాలతో అర్చకుల ప్రదక్షిణ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రామతీర్థం దేవస్థానంలో ఆదివారం స్వామివారికి అష్టకలశ స్నపన మహోత్సవాలు నిర్వహించారు. ఆలయంలో జపాలు, హవనాలు చేపట్టి పవిత్రాలు సమర్పించారు. సోమవారం పవిత్ర విసర్జన, శాంతి కల్యాణం, శ్రీరామచంద్ర స్వామికి పట్టాభిషేకం నిర్వహించేందుకు ఈవో శ్రీనివాసరావు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

శ్రీమతి గని.వరప్పు విజయలక్ష్మి
ప్రధానోపాధ్యాయురాలు
ZPHS, తొత్తవలస, విజయనగరం మండలం

పదవీ విరమణ శుభాకాంక్షలు

గత 28 సంగాలుగా ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి 3 సంగాలు MEO గా పనిచేసి అధికారుల అభినందనలు మన్ననలు పొంది కుటుంబ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించిన మీరు నేడు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ... మీ శేష జీవితం పరిపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ.....

భర్త: తెన్నేటి కృష్ణమూర్తి
కుమార్తె - అల్లుడు
భారత శ్రీపతి పండితారాధ్యుల మీరు శ్రీపతి పండితారాధ్యుల
కుమారుడు - కోడలు
శివకుమార్ తెన్నేటి - శారద

నేడు, రేపు ఆటల పోటీలు

కొత్తవలస, న్యూస్‌టుడే: నియోజకవర్గస్థాయి అండర్-14, 17 బాలబాలికల ఆటల పోటీలు సోమ, మంగళవారాల్లో కొత్తవలసలో నిర్వహిస్తున్నామని సమన్వయకర్త, పీడీ ఎం.పాప తెలిపారు. బలిఘట్టం వద్ద ఉన్న ప్రగతి వ్యాయామ విద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో మొదటి రోజు బాలికలు, రెండో రోజు బాలుర పోటీలు ఉంటాయన్నారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

విధినిర్వహణలో 41 సం॥ పంచాయతీరాజ్‌శాఖలో అమూల్యమైన సేవలను అందించి అందరి మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న మా బావగారు
శ్రీ కచ్చాల కృష్ణమూర్తి గార్కి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ...
నిండు నూరేళ్లు ఆష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటూ..

శ్రీమతి & శ్రీ కచ్చాల కృష్ణమూర్తి - సత్యకృష్ణవేణి దంపతులు
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, జిల్లాపరిషత్, విజయనగరం

మామయ్య-అత్తగారు: శ్రీమతి & శ్రీ అల్లు కృష్ణమూర్తి, Retd, HM - కనకరత్నం (లేటు)
వారి కుమారులు-కోడళ్లు: అల్లు శ్రీనివాసనాయుడు-కృష్ణవేణి, అల్లు సన్యాసినాయుడు-రేణుక, అల్లు ఆనంద్-లలిత

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	80085 74319

? భోగాపురంలోని ఎస్సీ, బీసీ కాలనీలో వసతి గృహం వద్ద మద్యం సీసాలు తాగి చిందరవందరగా చేస్తున్నారు. - గోవిందరావు, స్థానికుడు

● తక్షణమే తమ సిబ్బందితో సమీపంలో నిఘా ఏర్పాటుచేస్తాం. - ప్రభాకరరావు, సీవీ – న్యూస్‌టుడే, భోగాపురం

? పెదతాడివాడ ఏఎస్ఆర్ నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగు పారుదలకు ఇబ్బందులు తప్పడం లేదు. సీసీ కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలి.
- స్థానికులు, ఏఎస్ఆర్ నగర్

● గతంలో నిధులు మంజూరు కాలేదు. మరోసారి ప్రతిపాదనలు పంపిస్తాం.
- షేక్ వహీదా రెహ్మాన్, కార్యదర్శి, పెదతాడివాడ – న్యూస్‌టుడే, డెంకాడ

? నగరంలోని బుచ్చెన్నకోనేరు నాలుగు రోడ్ల కూడలి వద్ద రహదారి మధ్యలో పైపులైన్లకు తీసిన గుంతలు పూడ్చలేదు. - స్థానికులు

● అక్కడ చర్యలు తీసుకుంటాం.
- కె.శ్రీనివాసరావు, ఈఈ, నగర పాలక సంస్థ –న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

జిల్లాకు మణిహారంగా ఉండే తీరప్రాంతం గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో కళావిహీనంగా మారింది. మత్స్యకారుల జీవనానికి అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పన సైతం తుంగలో తొక్కేశారు. భోగాపురం, పూసపాటిరేగ మండలాల్లోని 16 మత్స్యకార గ్రామాల్లో 25 వేల మంది నివసిస్తుండగా.. వారిలో 10 వేల మంది చేపల వేటపైనే జీవనం సాగిస్తున్నారు. కేవలం సముద్రంలో లభ్యమయ్యే చేపలే జీవనాధారంగా బతుకుతున్నారు. అలాంటి గ్రామాల్లో కల్పించాల్సిన వసతులపై గత పాలకులు, అధికారులు సైతం పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వేట సాగించే వలలకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించకపోవడం, ఒడ్డుకు తెచ్చే చేపలను ఆరబెట్టుకునేందుకు ప్లాట్‌ఫారాలు లేకపోవడం, పట్టిన చేపలను నిల్వచేసే కోల్డ్ స్టోరేజీ లేకపోవడం,

పడవల మరమ్మతులకూ వసతి కరవే..

చేపలను నిల్వచేసే శీతల గోదాము లేక తీరంలోనే అమ్మకాలు

దయనీయం.. మత్స్యకారుల జీవనం

కొండ్రాజుపాలెంలో వలల దుస్థితి

తుపాన్లు వచ్చే సమయంలో రక్షిత భవనాలు శిథిలావస్థలో ఉండడంతో అక్కడ వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఈమధ్య కాలంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో మౌలిక వసతులపై చేపడుతున్న సర్వేలు ఏమాత్రం ఫలితం ఇవ్వలేదు. అధికారులు స్పందించి తీరప్రాంత గ్రామాల్లో అవసరమైన వసతులను కల్పించాల్సిన అవసరం ఉంది. దీనిపై ఎఫ్‌డీవో చాందినిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మత్స్యకారులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారిస్తామన్నారు. – న్యూస్‌టుడే, భోగాపురం

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు, ప్రకాష్ తదితరులు

సద్వినియోగం చేసుకోవాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: బధిరులకు ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకుడు జగదీష్ తెలిపారు. జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో జిల్లా బధిరుల సంఘం ఆధ్వర్యంలో బధిరుల అంతర్జాతీయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బధిరులు

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలబాలికలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా నుంపర్తిలో అక్టోబరు 5 నుంచి 7 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి పది మంది చొప్పున బాలబాలికలు ఎంపికయ్యారని జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి జి.లక్ష్మణరావు తెలిపారు. ఆదివారం నెమలాం జడ్పీ ఉన్నత పాఠశాలలో బాల్ బ్యాడ్మింటన్ అండర్-19 బాలబాలికల ఎంపికలు జరిగాయన్నారు. పూర్వపు కార్యదర్శి జి.సుందరరావు, అధ్యక్షుడు టి.శ్రీనివాస్, కార్యదర్శి లక్ష్మణరావు, కోశాధికారి జి.సింహాచలం, ఉపాధ్యక్షులు రవికుమార్, రమణ, రాజేష్ పాల్గొన్నారన్నారు.

మహిళా గర్జన విజయవంతానికి పిలుపు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై పోరాడాలని వాజీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మయూరి హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సోమవారం ఉదయం నగరంలో మహిళా గర్జన చేపడుతున్నామన్నారు. కలెక్టర్ అంబేడ్కర్‌తో పాటు నాయకులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరవుతారన్నారు. అనంతరం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. సూర్యలక్ష్మి, హిమబిందు, రమణమ్మ, సుభద్రాదేవి, కాపుగంటి ప్రకాష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

భక్తిశ్రద్ధలతో పశలమ్మ పండగ

లక్కవరపుకోట: రంగారాయపురంలో ఆదివారం పశలమ్మ పండగ ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు. రైతులు తమ పశువులను శుభ్రపరచుకుని పసుపు, కుంకుమ బొట్లు పెట్టి ఆలయానికి తీసుకువచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

రూ.65 వేలకు లడ్డూ వేలం

శృంగవరపుకోట: పట్టణంలో పెద్దవీధిలో శ్రీవాయుపుత్ర యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో వేలం పాటలో పెద్దవీధికి చెందిన వసంత రాజు, కుమార్ సోదరులు రూ.65,116కు వేలం పాడి 40 కిలోల లడ్డూను దక్కించుకున్నారు.

ఘనంగా అన్నసమారాధన

నెల్లిమర్ల: కొండపేటలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఆదివారం 2 వేల మందికి అన్నసమారాధన నిర్వహించారు. తెదేపా మహిళా జిల్లా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, కౌన్సిలర్ హైమావతి, కంటి వైద్యుడు మంచు కుమార్‌స్వామి దంపతులు, సభ్యుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాగ్రత్తలు అవసరం

విజయగరం వైద్య విభాగం: గుండె పదిలంగా ఉండాలంటే యోగా, ధ్యానం, వ్యాయామం, మంచి ఆహారంపై దృష్టిసారించాలని వైద్యనిపుణుడు శివరాం సూచించారు. ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆదివారం తిరుమల మెడికవర్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

కొత్తవలస: అనుమతులు, రసీదు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి, డ్రైవర్ జి.దుర్గారావుపై కేసు నమోదు చేశామని కొత్తవలస సీఐ సీహెచ్ షణ్ముఖరావు తెలిపారు.

నేడు కౌన్సిల్ సమావేశం

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీలో సోమవారం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని ఛైర్‌పర్సన్ బంగారు సరోజని తెలిపారు.

పేద విద్యార్థికి ఆర్థికసాయం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : పట్టణ శివారు సీతంపేటకు చెందిన నిరుపేద విద్యార్థి రొంగలి శివాజీకి ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కమిటీ రూ.32,200 ఆర్థిక సాయం అందించింది. ఈ విద్యార్థికి ఎంబీబీఎస్‌లో సీటు వచ్చింది. అతని చదువుకు చేయూతనివ్వాలని ఆదివారం ఉదయం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల పర్తి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టరు గేదెల సత్తిబాబుతో పాటు సంఘ నాయకులు శివాజీ ఇంటికి వెళ్లి ఆర్థికసాయం అందించారు. విద్యార్థి తల్లిదండ్రులు రొంగలి దేముడు, దేముడమ్మలను అభినందించారు.

రహదారిపై గోతులు.. రాకపోకలకు అవస్థలు

గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల రోడ్డు దుస్థితి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణంలో జాతీయ రహదారి నుంచి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలకు వెళ్లే రోడ్డు కూడలిలో నిత్యం నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని శ్రీనివాసాకాలనీ వాసులు వాపోతున్నారు. గోతులు నీటితో నిండి.. రాత్రి వేళలో కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారి నుంచి కాలనీ రోడ్డుకు వెళ్లే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు కూడలిలోని దుకాణదారులు వాడుక నీరు రోడ్డుపైకి వదిలేయడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపై పంచాయతీ ఈవో అనురాధ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయువది ఏమనగా నా క్లయింట్ అయిన వినోద్ కుమార్ బాల్యాని, తండ్రి, లక్ష్మి చాంద్ బాల్యాని, ఇంటి నెంబర్. 15-2-40, ఎం.జి.రోడ్, విజయనగరం, షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని గరివిడి గ్రామ కావురస్తుడైన దంతులూరి సీతారామరాజు గారి కుమారుడు వెంకట కృష్ణంరాజు గారి వద్ద మండి క్రయ పరుచుకొనుటకు నిర్ణయించుకున్నారు. అందుకు ఎవరికైనను ఎటువంటి అక్షేపణలు లేక అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ లగాయతు ఏడు దినముల లోగా క్రింద తెలిపిన చిరునామా యందు తగిన సాక్ష్యాధారములతో తెలువగలరు. లేని యెడల ఎవ్వరికి ఎటువంటి ఆక్షేపణలు లేక అభ్యంతరములు లేవని నిర్ధారించుకొని నా క్లయింట్ షెడ్యూల్ దాఖలా ఆస్తిని కొనుగోలు చేసుకొందురు.

షెడ్యూల్: విజయనగరం జిల్లా, విజయనగరం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోగల విజయనగరం 2nd జోన్, సర్వే నెంబర్ 116/2 లో భాగమైన, సాయినగర్ అనుపేరు గల లే అవుట్ లో ప్లాట్ నెంబర్ 78 మరియు 79 కు జాతీ నివేసన స్థలము విస్తీర్ణం 534 చదరపు గజములు. హద్దులు: తూర్పు : 30 అడుగుల లే అవుట్ రోడ్, దక్షిణ : ప్లాట్ నెంబర్. 59 మరియు 60, పడమర : ప్లాట్ నెంబర్. 77, ఉత్తరం : 30 అడుగుల లే అవుట్ రోడ్.

శ్రీ ఉపాధ్యాయుల రవిశంకర్
న్యాయవాది, మహారాణిపేట, విజయనగరం-535002.
మొబైల్. 9849639233

రెవెన్యూలో పలువురి బదిలీ

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట తహసీల్దార్ కార్యాలయంలో పలువురికి స్థానచలనం కలిగింది. తహసీల్దార్ అరుణకుమారి తెలిపిన సమాచారం మేరకు.. సీఎస్‌డీటీ శ్రీనివాస్ గరివిడికి వెళుతుండగా గంట్యాడ నుంచి జయలక్ష్మి ఇక్కడికి వస్తున్నారు. ఎన్నికల ఉప తహసీల్దార్ వి.నారాయణమ్మ గుర్ల హెచ్‌డీటీగా బదిలీ కాగా జామి హెచ్‌డీటీ సునీత వస్తున్నారు. ఆర్ఐ అప్పల రాజును ఇక్కడే ఎన్నికల విభాగం సీనియర్ సహాయకుడిగా నియమించారు. ప్రస్తుత సీనియర్ సహాయకుడు వి.మహేంద్ర మణి జామి తహసీల్దార్ కార్యాలయానికి వెళుతున్నారు. ఎల్.కోట సీనియర్ సహాయకుడు మనోజ్ ఆర్ఐగా ఇక్కడ నియమితులయ్యారు. ఇక్కడి మండల సర్వేయరు వెంకట్రావు ఎల్.కోటకు వెళుతుండగా.. అక్కడి నుంచి గ్రంధి రమా ఇక్కడికి వస్తున్నారు.

రక్తదానంతో ప్రాణదానం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా మదర్ థెరిసా సేవా సంఘం, బ్లడ్ డోనార్స్ క్లబ్ ఆధ్వర్యంలో అయ్యన్నపేట కూడలిలో ఆదివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది. శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల ఆచార్యుడు డా.కె.రవికుమార్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమేనన్నారు. ప్రసాద్ పట్నాయక్, వేణుగోపాలం తదితరులు పాల్గొన్నారు.

నాటుబళ్ల యజమానుల వివాదం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని గట్రాజు కల్లాలు సమీపంలో గోస్తనీనది పక్కన ఇసుక తరలించే నాటుబళ్ల యజమానుల మధ్య కొట్లాట చోటు చేసుకుంది. ఆదివారం వేములాపల్లికి చెందిన నాటుబండి యజమాని పోగు పెట్టిన ఇసుకను ఎస్.కోటకు చెందిన మరో యజమాని తొక్కించాడన్న కారణంగా ఆ వ్యక్తిపై వేములపల్లికి చెందిన వ్యక్తి దాడిచేశాడు. సమాచారం అందుకున్న ఎస్.కోట, సీతంపేట గ్రామాలకు చెందిన నాటుబళ్ల యజమానులు వచ్చి దాడి చేసిన వ్యక్తిపై తిరగబడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య వివాదంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు కొందరు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చేసరికి దాడులు చేసుకున్న ఇరువర్గాలు చల్లగా జారుకున్నాయి. సీఐ వి.నారాయణమూర్తి వద్ద ప్రస్తావించగా సమాచారం తెలిసిందని, తాము వెళ్లేసరికి పారిపోయారన్నారు.

6 నుంచి మహాసభలు



మాట్లాడుతున్న సత్యనారాయణ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించుకుందామని 'ఉపాధ్యాయ ప్రగతి' ప్రధాన సంపాదకుడు జి.సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఫుల్‌బాగ్ వద్ద రాష్ట్ర మహాసభల వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో జరగబోయే 20వ విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. ఐపీయూ ఉపాధ్యక్షుడు వై.సత్యం, గౌరవ అధ్యక్షుడు ఎ.సదాశివరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఈశ్వరరావు, కార్యదర్శి పువ్వల ధనుంజయరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిరాజు పాల్గొన్నారు.

పారిజాతం మొక్కల పంపిణీ

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జియో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన బొబ్బిలి హృషీకేశ్ వంద పారిజాతం మొక్కలు పంపిణీ చేశారు. ఆదివారం తన పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. పుట్టిన రోజు పది మొక్కలు నాటడాన్ని సంప్రదాయంగా పాటిద్దామని జియో సంస్థ వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ పిలుపునిచ్చారు. సిమ్ డైరెక్టరు వై.విజయలక్ష్మి, వాసవీ క్లబ్ వనితా ప్రాంతీయ కార్యదర్శి వి.సుశీల, లగుడు సత్యం, పి.శ్రీనివాసరావు, టి.వంశీ, ఎస్.హర్ష తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

చికిత్స పొందుతున్న లక్ష్మీపతిరాజు

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని కొత్త బొడ్డాం సమీపంలో విశాఖ - అరకు రోడ్డుపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తవలసకు చెందిన ఇందుకూరి లక్ష్మీపతిరాజు తీవ్ర గాయాలపాలయ్యారు. ఇందుకు సంబంధించి స్థానికులు, ఆసుపత్రి సిబ్బంది అందించిన వివరాలిలా ఉన్నాయి.. లక్ష్మీపతిరాజు శృంగవరపుకోటలో పని ముగించుకొని రాత్రి 7.30 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై కొత్తవలస వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కొత్తబొడ్డాం సమీపంలో రోడ్డు పక్కన తీవ్ర గాయాలతో పడి ఉన్న ఆయన్ని స్థానికులు గమనించి ఆటోలో శృంగవరపుకోట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వల్లంపూడి పోలీసులు ఆసుపత్రికి చేరుకొని కేసు నమోదు చేశారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

నేడు పదవీ విరమణ చేయుచున్న గన్నవరపు విజయలక్ష్మి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు

గన్నవరపు విజయలక్ష్మి గారు
గ్రేడ్-2, ప్రధానోపాధ్యాయురాలు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తొత్తవలస

REDDI GANAPATI President	P. SUNITHAKUMARI G.S.
P. RAJA RAO Thotapalem	A. RAJASEKHAR Sarika
T. HIMVANTARAO Kamakshinagar	P. RATNAM Sarika
B. SOBHARANI Duppada	V. SASIKALA Reemapeta
K. LALITAKUMARI Gunkalam	D. SRAVANTHI Chillapeta
M. RAMADEVI Gunkalam	P. RAJU Kanapaka
D. SURESH KUMAR Ramjogipeta	T.F. PRASANNAKUMARI Kanapaka

PRTU మండలశాఖ విజయనగరం

పదవీ విరమణ శుభాకాంక్షలు

ఉద్యోగ నిర్వహణలో 41 సంగాలుగా బాధ్యతాయుతమైన సేవలందించి, అందరి అదరాభిమానములు సంపాదించుకొని కుటుంబ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించి నేడు పదవీ విరమణ చేయుచున్న శుభ సందర్భంగా మీరు నిండునూరేళ్లూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ...

శ్రీమతి & శ్రీ కచ్చాల కృష్ణమూర్తి, సత్యకృష్ణవేణి
అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, జిల్లా ప్రజాపరిషత్, విజయనగరం

వియ్యంకుడు - వియ్యపురాలు
(లేటు) జక్కు పరుశురామనాయుడు - కృష్ణవేణి
వారి కుమారుడు: జక్కు సాయికుమార్, Software Engineer, USA

పదవీ విరమణ శుభాకాంక్షలు

ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో సేవలు అందించి, అధికారులు, ప్రజాప్రతినిధులు మన్ననలు పొంది సంఘంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించిన మీరు నేడు పదవీ విరమణ చేయుచున్న శుభవేళ మీ భావి జీవితం నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటూ...

శ్రీమతి & శ్రీ దేవరాపల్లి అప్పన్న గారు
సూపరింటెండెంట్, జిల్లా పరిషత్, విజయనగరం

భార్య
శ్రీమతి గౌరి

కుమారులు	కోడళ్లు	మనుమలు/ మనుమరాండ్రు
D. జగదీష్ Software Developer Hyd.,	- శైలజ SDE BSNL	- వేదవర్షిణి, నిహారదర్షిణి
D. లోకేష్ Software Eng Hyd.,	- హైమావతి Teacher	- కుందన శ్రీ, కేతన్
డా॥D. రమేష్ Asst., Professor	- డా॥ శ్రీవల్లి BDS	- సుప్రీత్, జ్ఞాత్విక్

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

పదవీ విరమణ శుభాకాంక్షలు

గత 35 సంగాలుగా వృత్తినే దైవంగా భావించి విధినిర్వహణలో ఐకమత్యంతో పనిచేసి అధికారుల అభినందనలు పొందిన మీరు ఉపాధ్యాయుడిగా మీరు పనిచేసిన పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రశంసాపత్రాలు పొంది, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, ఏంధంలో గౌరవ ప్రతిష్ఠలు పెంచిన మీరు నేడు పదవీ విరమణ చేయుచున్న శుభవేళ మీ భావి జీవితం నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని మీ...

శ్రీమతి & శ్రీ మక్కువ బాలకృష్ణ MA. B.Ed.
School Assistant, Social Studies
MPUP School, జమ్ముసారాయణపురం, విజయనగరం

పెద్దలుడు / కుమార్తె / మనుమడు/ మనుమరాలు

చిన్న అల్లుడు / కుమార్తె / మనుమరాలు

భార్య.. శ్రీమతి మక్కువ రమాకుమారి

ర.ఉమామహేశ్వరరావు - ర.రేవతి	B.Tech Software Engineer	B.Tech Software Engineer
వి.చరణ్	B.Com Computer	
వి.మౌనిక	B.Sc Computers	

చి॥ సిహాళిత్, చి॥ శివసాకార్తికేయ్

మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు

పదవీ విరమణ శుభాకాంక్షలు

ఉద్యోగ విధ్యుక్తలలో అంకితభావంతో సేవలు అందించి, అందరి శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించి, సంఘంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించిన మీరు నేడు పదవీ విరమణ చేయుచున్న శుభవేళ మీ భావి జీవితం నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటూ...
మీ తమ్ముళ్లు

శ్రీమతి & శ్రీ కచ్చాల కృష్ణమూర్తి గారు
అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, జిల్లా ప్రజాపరిషత్, విజయనగరం

తమ్ముడు-మరదలు- కుమారులు
శ్రీమతి & శ్రీ కచ్చాల పద్మనాయుడు- అమ్మాజి
పంచాయతీ కార్యదర్శి
కుమారులు: K.Y.N. వేణుగోపాల్ Software Engg., Bangalore

కుమార్తె- అల్లుడు- మనుమరాలు
కుమారుడు - కోడలు
మరదలు- కుమారుడు

శ్రీమతి & శ్రీ కాళ్ల ప్రదీప్-దేవి
Manager, Bank of India
చి॥ సుమశ్రీ ఎమైరా

(B.E) E.C.E. Jr. CAD Engineer

ర. యశోధరకృష్ణ - సత్య
Software Engg. Hyd., Software Engg. Hyd.,
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

కచ్చాల సీన్యాసిమ్మ (W/o వెంకటరావు) (Late)
తె.ప్రవీణ్ Software Engg. Hyd.,

పదవీ విరమణ శుభాకాంక్షలు

విగల్వి, నిరాడంబరులు, కార్యదీక్షాపరులు, అందరి శ్రేయోభిలాషి మా
శ్రీ కచ్చాల క్రిష్ణమూర్తి గారు
నేడు పదవీ విరమణ చేయుచున్న శుభవేళ మీ భావి జీవితం నిండు నూరేళ్లూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని మీ...

శ్రీమతి & శ్రీ కచ్చాల క్రిష్ణమూర్తి - సత్యక్రిష్ణవేణి
అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, జిల్లా పరిషత్, విజయనగరం

డా॥ A. శ్రీరామమూర్తి, M.S. Ortho ఫ్రెండ్స్, శ్రీసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయనగరం	డా॥ గాదె శ్రీనివాసులనాయుడు Ex. MLC
కిలపర్తి పరదేశినాయుడు కరస్పాండెంట్: శ్రీవిధి జూనియర్ కాలేజ్, కొమరాడ	శీర సత్యనారాయణ MD: Agl. College
డా॥ బొత్స వరప్రసాదిరావు, Ph.D. Rtd. Professor Dept of Commerce and